19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 20 ఏప్రిల్ 2025


# ఈత సరదా విషాదంగా మారకూడదు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని, ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.



## నష్టపోయిన ప్రతి రైతుకు
# పరిహారం అందేలా చూడాలి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (19) :** నష్టపోయిన ప్రతి రైతుకు పరిషారం అందేల చుడాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో అకాల వర్షం తో నష్టపో యిన పటల పరిశీలనలో బాగాంగ ఎర్దండి, కోజన్ కొత్తూర్,కేశవపూర్ గ్రామాల్లో వడగండ్ల వానతో, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను,విరిగిపడ్డ స్దంబలను,నెల మట్టం అయిన ఇండ్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహార మైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.జరిగిన నష్టాన్ని వ్యవ సాయ శాఖ ప్రిన్సిపాల్ 2లో

# అందరి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** అందరి సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మోతెరోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూకపల్లి, నర్సింగాపూర్ గ్రామ శివారు సర్వే నంబర్లు 172, 183, 192, 193, 194, 198, 421, 428, 437లను జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 15న గెజిట్ విడుదల చేసిందన్నారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి జగిత్యాల మున్సిపల్ ద్వారా నిధులు కేటాయించవచ్చని, అవసరమైన సిబ్బంది, ఇతర వసతులు ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్యం లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాలకు నిధులు వస్తాయని, ఇందిరమ్మ ఇండ్ల కాలనీని జగిత్యాల మున్సిపల్ చేర్చడం ద్వారా జగిత్యాల పట్టణానికి కూడా అమృల్యేం నిధులు వస్తాయన్నారు. తిప్పన్నపేట రోడ్డులో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ దృష్టికి తీసుకెళ్లగా బ్లాక్టాప్ రోడ్డుగా గుర్తించి రోడ్డు విస్తరణకు రూ.17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. రాజకీయాలు సేవగా భావించి వచ్చాయని, ప్రభుత్వం, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గోలి శ్రీనివాస్, పంబాల రాము, క్యాదాసు నాగయ్య, బాలముకుందం, ప్రభాత్సింగ్ ల్లై గంగాసాగర్, డిష్ జగన్, సుధాకర్, కొరె గంగమల్లు, కూసరి అనిల్, వీరబత్తిని శ్రీను, క్యాదాసు నవీన్, రామ్మోహన్, ప్రవీణ్, సత్యం, సుమన్ రావు, శేఖర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూముల రక్షణ కోసమే
# భూ భారతి చట్టం



**-అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్ అడ్లూరి**

చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 : తెలంగాణ ప్రభుత్వం భూముల పరిరక్షణకోసం, ప్రజల మేలుకోరి నూతన భూ భారతి చట్టాన్ని అమలులోకి తేవడం జరిగిందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన భూభారతి కొత్త చట్టం ఆర్ ఓ ఆర్ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అడ్లూరి పాల్గొన్నారు. డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి కొత్త చట్టాన్ని ప్రారంభించడం -2లో

## గింజ కటింగ్ లేకుండా
# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

- యాసంగి లోనూ సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్
- రైతులను రాజులను చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- గుంట ఎండకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చాం
- బీజేపీ, బీఆర్ఎస్ ఓర్వలేక అసత్య ఆరోపణలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 19.** గింజ కటింగ్ లేకుండ వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారంపెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, నిట్టూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి, కనగర్తి, మేరపల్లి, బొంపెల్లి, రాగినేడు, బ్రాహ్మణపల్లి, అప్పన్నపేట్, చందపల్లి, గౌరెడ్డిపేట మరియు ముత్తారం గ్రామాల్లో సింగల్ విండో మరియు ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున స్థానిక నాయకులతో ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గింజ తరుగు లేకుండా కాంగ్రెస్ సర్కార్ వడ్లను కొనుగోలు చేస్తోందని గత వానాకాలంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో 147 మంది రైతులకు సన్నవడ్లకు రూ. 42,36,800 బోనస్ చెల్లించమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు -2లో

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 19 :** ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని తాహ సిల్దార్ ఖయ్యూం అన్నారు. శనివారం రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని మైతాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపాల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఆర్ ఐ పద్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నె రాజారెడ్డి,మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్,డైరెక్టర్లు కొల్ల నారాయణ,కైరం రమణ,ఇంచార్జ్ సీఈఓ జగదీశ్ సెంటర్ ఇంచార్జి కలమడుగు భూమేష్,ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి చారిత్రక గుర్తింపు పట్ల హర్షం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఏప్రిల్ 19 :** భారతీయ సంస్కృతి వారసత్వానికి చారిత్రక గుర్తింపు లభించిందని, శ్రీ కృష్ణుడి బోధించిన భగవద్గీత తో పాటు భరత ముని రచించిన నాట్య శాస్త్రానికి యునెస్కోలో చోటు లభించడం అభినందనీయమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జ్ఞాన సంపద కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గుర్తించడం గర్వించదగ్గా విషయం అని, మన దేశం, మన జీవన విధానం ప్రపంచ దృక్పథానికి పునాదులు అని అన్నారు. అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ భవద్గీత అని, ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయని, మనుషులు ప్రవర్తించవలసిన తీరువిధానం రెండింటిని గూర్చి కృష్ణుడు బోధించాడని, దీన్ని ఇప్పుడు యునేస్కో గుర్తించడం ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని వారన్నారు.

## ప్రజల భూముల రక్షణ కోసమే...

**మొదటి పేజీ తరువాయి...**జరిగిందని, ప్రజలకు తమ భూముల వివరాలు అందుబా టు లో ఉండేవిదంగా క్రమబద్ధీకరించ డా నికి ప్రభుత్వం ముందుకు వచ్చి పటిష్టంగా నూతన భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసిందని తెలిపారు. దీని వల్ల గ్రామానికి చెందిన భూముల వివరాలన్ని గ్రామ పంచాయతీ స్థాయిలో అందుబాటు లో ఉండనున్నట్లు భూముల పరి రక్షణ కోసం భూ భారతి పోర్టల్‌ను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుం దని తెలిపారు. రైతులకు ఈ చట్టం వల్ల మేలు చేకూరుతుందని, గత ప్రభుత్వ పాలకులు అనాలోచి తంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే భూ భారతి పోర్టల్ ను తీసుకు వచ్చినట్లు ప్రభుత్వవిప్ అడ్లూరి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూధన్, ఏఎంసి ఛైర్పర్సన్ గోపిక రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,రత్నాకర్ ప్రజాప్రతినిధులు సంబంధిత రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు...

**మొదటి పేజీ తరువాయి...**సెక్రటరీ రఘునందన్ గారికి ఫోన్లు వివరించి, రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు. పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. రైతులు రైతు రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి, రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు నష్ట పోకుండ పోరాడుతునని రైతులు దైర్యంగా ఉండాలని వారికీ రోసానిచ్చారు. తహాశీల్దార్ ప్రసాద్,డిఏవో బస్కార్, ఏవో అకు రాజ్ కుమార్ , ఏడి గంగారాం వివిధ శాఖల అధికారులు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గింజ కటింగ్ లేకుండా

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

**మొదటి పేజీ తరువాయి...**బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. సీఎం చొరవతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులు చెప్పినట్లు నడుచుకునే స్థాయికి వచ్చారని, గతంలో కంటే క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ. 2 వేల నుండి 5 వేలవరకు ఎక్కువ ధర సీడ్ యాజమాన్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. సీడ్ సాగు చేసిన రైతుల పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతింటే ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులకు బాండ్ పేపర్లు రాసిచ్చారని, అది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీడ్ పండించిన రైతుల ఒపి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2900-3000 చెల్లిస్తున్నారు వివరించారు. 11ఏళ్ళ కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్లు రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మరియు అప్పన్నపేట్ సింగిల్ విండో పరిధిలోని 17 గ్రామాల్లో గత వానాకాలంలో 2398 మంది రైతుల నుంచి 1,49,168 క్వింటాళ్ల సన్న ధాన్యం కొన్నామని వీరికి 7 కోట్ల 45 లక్షలకు పైగా బోనస్ చెల్లించామని తెలిపారు. అలాగే పెద్దపల్లి సింగల్ విండో సొసైటీ పరిధిలోని 14 గ్రామాలలోని 3133 మంది రైతుల నుంచి 2,06,431.20 క్వింటాల్ సన్న వడ్లకు 10 కోట్ల 32 లక్షల 15 వేల 6 వందల బోనస్ రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత యాసంగిలో కూడా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కోతలకు తావులేదని స్పష్టం చేశారు. చివరి గింజవరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, చింతపండు సంపత్, విండో కార్యదర్శులు మధు, గడ్డి తిరుపతి, మార్కెట్, విండో డైరెక్టర్లు, అధికారులు, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, సందనవేన రాజేందర్, నూగిల్ల మల్లయ్య, అరె సంతోష్, ఎనగందుల ప్రదీప్, ఆళ్ల సుమన్ రెడ్డి, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఏడేల్లి శంకర్, అంజన్ రావు, కలబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, జడల రాజు, సుధాకర్ రెడ్డి, నేతెట్ల కుమార్, తూముల సుభాష్, మహేష్, నదీమ్, నల్లగొండ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి హుజురాబాద్, ఏప్రిల్, 19:** ఫ్రెండ్స్ లారీ ఓనర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బి శ్రీనివాస్ హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హుజురాబాద్ సింగల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నాయకులు శ్రీనివాస్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ఈరోజు ఫ్రెండ్స్ లారీ ఓనర్ అసోసియేషన్ అవరణంలో జరి గిన ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ ఫ్రెండ్స్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్య క్షులుగా కే రాజయ్య ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అహ్మద్ మజారుద్దీన్ సెక్ర టరీ మహమ్మద్ మజిద్ జాయింట్ సెక్రె టరీ మహమ్మద్ మునీరుద్దీన్ కోశాధికారి జనార్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఫ్రెండ్స్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ సలీం మహమ్మద్ అలీ మాజీ సెక్రటరీ మహమ్మద్ ఖాజా పాషా నాయకులు మహమ్మద్ గౌస్ ఖాన్ మొహమ్మద్ మహిమూద్ ఖాన్ మొహమ్మద్ యూసుఫ్ మొహమ్మద్ హుర్మత్ మొహమ్మద్ ఖాద్రి మొహమ్మద్ సజ్జు మహమ్మద్ బద్రుద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ లారీ ఓనర్ సమస్యల పరిష్కారం కొరకు నేను హుజురాబాద్ పట్టణంలో అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ గతంలో ఒక ఎకరం భూమి లారీ ఓనర్ అసోసియేషన్కు కేటాయించటం జరిగింది లారీ ఓనర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ మజారుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ లారీ ఓనర్ అసోసియేషన్ ఆవరణములో నీళ్లు తాగడానికి ఒక బోర్వెల్ వెంటనే మంజూరు చేయాలని లారీ ఓనర్ అసోసియేషన్ చుట్టూ ప్రహరీ గోడ కొరకు నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి కోరారు.

## వక్ఫ్ బిల్లుకు అహ్మాదీయ ఖాదీనియులు ఎటువంటి సంబంధం లేదు

**చురకలు విలేఖరి, హుజురాబాద్, ఏప్రిల్, 19:** వాక్ఫ్ తో సంబంధం లేని అహ్మదీయ వర్గం వారితో ఇటీవల కేంద్ర మంత్రి సమావేశం కొత్త కుట్ర ఇస్లాంతో సంబంధం లేని అహ్మదీయ వర్గానికి వాక్ఫ్ లో చేర్చే కుట్రలు చేస్తే భారీ ఎత్తున ముస్లింలు అన్ని మతాలను కలుపుకొని ఉద్యమాలు తప్పవు ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించే కుట్రలను తిప్పికొడతామని వాక్ఫ్ సవరణ బిల్లుకు వేషధారణ అందరూ ఒకటే డ్రెస్ వేసుకున్నారు అందరూ ఒకటే రకము టోపీలు తొడుకున్నారు వారు అందరూ ఖాదినీయులు వర్గం ప్రతినిధులు అసలు ముస్లింలే కారని వారికి ఇస్లాంకు



ఎలాంటి సంబంధం లేదని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఒక పత్రిక ప్రకటనల లో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విమర్శించారు. ముస్లిం లకు కొన్ని తరాతరాల అప్పటినుండి ఇప్పటివరకు వాక్ఫ్ బోర్డు కు చెందిన భూములు ఉన్నాయి అలాంటి భూముల మీద కొంతమంది దృష్టి పడటం వలన ఆ యొక్క భూములను ఎలా కబ్జా చేయాలని దృష్టితో ఇటీవల పార్లమెంట్లో మరియు రాజ్యసభలో వక్ఫ్ కు సంబం ధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పరిచి నా కొన్ని గంటలలోనే కొన్ని రాష్ట్రాలలో వక్ఫ్ భూములలో నాగలి బెట్టి దున్నటం కొన్ని దీని మదర్స లను సిల్వే యటం ఇలాంటి సంఘటనలు జరిగినవి దీనిమీద ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు భారతదేశంలో సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఉద్దేశ్యముతో కోర్టులో కేసులు వేయటం జరిగింది మాకు సుప్రీంకోర్టు న్యాయ స్థానం లో మాకు న్యాయం తప్పకుండా జరుగుతుందని భారత దేశంలో ఉన్న ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు ఆశాబె ట్టుకున్నారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు సుప్రీంకోర్టులో తప్పకుండా ముస్లింలకు న్యాయం జరుగుతుందని ముస్లింలు అందరూ ఎదురుచూస్తు న్నారని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాకు సుప్రీంకోరు ్టలో మాకు న్యాయం జరుగుతుందని 100% నమ్మకం ఉందన్నారు.

### భూభారతి చట్టం క్షేత్రస్థాయి

# అమలుకు అధికారులు సన్నద్ధం కావాలి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 19 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్.. ప్రజలు, రైతులకు శాపంగా పరిణమించిందని, అప్పటి ప్రభుత్వ లోప భూయిష్టమైన విధానాలతో రైతులు కొత్త పాసుబుక్కు లు పొందలేక.. పాసుబుక్కులు ఉన్న రైతులు రిజిస్ట్రేషన్లకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతితో కొత్త శకం మొదలైందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ యావత్ రైతాంగానికి ప్రధాన సమస్యగా మారిన ధరణి పోర్టల్ ను రద్దుచేసి, భూభారతి చట్టం అమల్లోకి తేవడం పై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూభారతి చట్టం అమలుపై జిల్లా అధికార యంత్రాంగం.. స్థానిక సంబంధిత అధికారుల తో రివ్యూ కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన పెంచాలని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు.. రైతులు, ప్రజలతో కలసి సంయుక్తంగా వీలైనన్ని సమీకృత సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. భూభారతి చట్టంపై సంబంధిత రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆయా చట్టం యొక్క గెజిట్ రూల్స్ ను ప్రజలకు వివరించడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 19 :** కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం,ఎర్దండి, కోజన్ కొత్తూర్,కేశవపూర్ మరియు ముత్యం పేట గ్రామాల్లో వడగండ్ల వానతో మరియు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని.రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకో వాలని విజ్ఞప్తి చేసారు.జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ కి ఫోన్లు వివరించి, రైతులను ఆదుకోవాలని కోరారు.పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు.పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు.రైతులు రైతు రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి, రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు నష్ట పోకుండ పోరాడుతునని రైతులు ధైర్యంగా ఉండాలని వారికీ భరోసా నిచ్చారు.ఎమ్మెల్యే తో పాటు డిఎవో, ఎమ్మార్వో, ఏవో, ఏఈఓ ఏలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీ దందా...ఇష్టారాజ్యం

- **ఉచిత విద్యుత్,అక్రమంగా చెరువులో మట్టి తవ్వకాలు.**
- **కనీస వసతులు కరువు**
- **ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘన**
- **సంబధిత అధికారుల పర్యవేక్షణ శూన్యం**
- **పన్ను చెల్లింపులో ప్రభుత్వ ఆదాయానికి గండి**



**చురకలు విలేఖరి,మెట్ పల్లీ రూరల్,ఏప్రిల్19 :** జానెడు పొట్టం కోసం వలసకార్మికుల జీవితాలు బుగ్గి చేస్తున్నారు ఇటుక బట్టీల వ్యాపారులు, మెట్ పల్లీ మండలంలోని మెట్ల చిట్ట పూర్,రంగారావుపెట్ పరిధిలో ప్రభు త్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములలో, కార్మికులకు కనీస వసతులు లేని ప్రదేశాల్లో అక్రమ ఇటుక బట్టీ దందా లు ఇష్టారాజ్యంగా సాగిస్తున్నారు. మండల పరిధిలో ఉన్న ఇటుక బట్టీలకు ప్రభుత్వం నుంచి అనుమతులు ఉన్నాయో లేవో తెలీకుండా వాళ్ళు చేసే అక్రమ పనులు మాత్రం జోరుగా ఉన్నా యంటూ ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**చదువుకు దూరంగా పిల్లలు, కనీస వసతులు కరువు...**

వలస కూలీల పిల్లల బంగారు భవిష్యత్ బట్టీలో బుగ్గి పాలవుతుంది. ఇటుక బట్టీలో పనిచేసే కూలీలకు కనీస వసతులు లేవు.ఇటుకలతో చేసిన గదుల్లో ఉంటూ జీవనం గడుపుతు న్నారు. ఐసిడిఏస్,విద్యాశాఖ ఇటుక బట్టీ చిన్నారులపై దృష్టి సారించకపోవడంతో విద్యాహక్కు చట్టం ప్రకారం 6నుంచి12 ఏండ్ల పిల్లలకు విద్యను అందించేందుకు బట్టీ యాజమాన్యమే స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి రిసోర్స్ పర్సన్ ను నియమించి విద్యనందించాల్సి ఉండగా ఆ ఆచారణ ఎక్కడా సాధ్యం కావడం లేదు.చిన్నారులను సమీప అంగన్వాడీలో చేర్పించాల్సి ఐసిడిఏస్ అధికారులు కూడా తమకేమీ తేలినట్లు చేతులేత్తేస్తున్నారు.

**అడుగడుగునా అక్రమమే.... ప్రభుత్వ ఆదాయానికి గండి**

అధికారికంగా ఇటుక బట్టీల కోసం అనుమతులు తీసుకున్న వారి సంఖ్య మండలంలో చాలా తక్కువ.ఇటుక బట్టీ ఏర్పాటుకు రెండు నుంచి ఐదు ఎకరాల భూమి అవసరం ఉండగా సమీప పరిధిలో గల బట్టీలకు పంచాయతీ, రెవిన్యూ,మైనింగ్ శాఖల అనుమతులు తప్పనిసరి కానీ మండల పరిధిలో గల ఇటుక బట్టిలకు ఈ శాఖల నుంచి అనుమతులు నామమంత్రంగానే ఉన్నాయి. కాలుష్య నియంత్రణ అధికారి నుంచి అనుమతి పత్రం పొంది ఉండాలి. వ్యవసాయ భూములో బట్టీ పెడితే నాలా పన్ను చెల్లించి వ్యవసాయే తర భూమిగా మార్చి ఉండాలి కానీ మండల రెవిన్యూ అధికారుల పర్యవేక్షణ కరువై దానిపై పర్యవేక్షణ శూన్యం. విద్యుత్ మోటర్,రాత్రివేళ దీపాల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ వినియోగం కోసం ముందస్తు దరఖాస్తు చేసుకున్న మీటరు పెట్టుకోవాలి. కొందరు వ్యాపారులు సంబధిత అధికారులకు ముడుపులు చెల్లించి నిబంధనలు ఇవేవి పట్టించుకోకుండా సమీప పొలాల్లో బోరు మోటార్లను అద్దెకు తీసుకొని నీటిని,ఉచిత విద్యుత్ ను వాడుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.లక్ష ఇటుక తయారీకి కనీసం 7000 నుంచి 8000 వరకు సమీప గ్రామ పంచాయతీలో పన్ను చెల్లించాల్సి ఉండగా 3ఏండ్ల నుంచి పంచాయతీకి ఎలాంటి పన్ను చెలించకుండా బట్టీ యజమానులు వ్యాపారం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.దీని గురించి సదురు రంగారావుపెట్ పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.మారి అడుగడుగునా జరుగుతున్న ఈ అక్రమాలకు సంబధిత అధికారులు చెక్ పెట్టీ సామాన్య ప్రజలకు భరోసా కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వడి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 19 :** మెట్ పల్లి ఆంధ్రజ్యోతి విలేకరి పెరుమాండ్ల స్వామి గౌడ్ అమ్మ ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేటుపల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, లక్ష్మణ్, అమ్ముల లక్ష్మణ్ కొంతం రాజు, భరత్,రాహుల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాగ్‌స్క్వాడ్‌తో నాలుగు బృందాల ఏర్పాటు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 19 :** వెంకట్రావు పేటకు చెందిన గుల్లెన రాకేష్ 18 సంవత్సరాల యువకుడు కనబడుటలేదనే ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆ రోజు నుండి దర్యాప్తు ప్రారంభించడం అయినది. అతని ఆచూకీ గురించి వెతుకుతుండగా తేది 13.04.2025 రోజున కోరుట్లలోని ఎకీన్ పూర్ గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద అతని బండి లభ్యం కాగా ఆ కెనాల్ వెంబడి అతని గురించి వెతకడానికి రెండు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాక ఈరోజు ఎస్పీ, జగిత్యాల్ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ తో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి కెనాల్ వెంబడి వెతికించడం జరుగుతుంది.సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మెట్ పల్లి

## రైతులను పరామర్శించిన ఎఎంసి చైర్మన్ గోవర్ధన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో గ్రామాలలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను, ఎర్థండి గ్రామంలో ఒక్కసారిగా వచ్చిన జడవానకు వడ్డెర కాలనీలో గుడిసెలలో ఉండే 12కుటుంబాలు నిత్యవసర వస్తువులతో సహా మొత్తం కొట్టుకుపోయాయి,ఇండ్ల దెబ్బతిన్నాయి ఇండ్లలో ఇళ్లపై కప్పులు ఎగిరిపోయాయిన వారి ఇండ్ల ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరిశీలిం చారు.ఆర్డీవో,తహశీల్దార్, వ్యవసాయ శాఖ అదికారులతో ఫోన్లో మాట్లాడి అ కుటుంబ లకు కరెంట్ పోల్స్ , ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రైతులు,మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,మెట్ పల్లి ఎఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,బెల్లల రమేష్,రెబ్బాస్ మల్లేష్,నీరేటి రవి,బైండ్ల శ్రీకాంత్, పరుశరామ్,వెంకటేష్,కనుక దినేష్,కోరే రాజ్ కుమార్, నల్లపోతురాజుశ్రీకాంత్, బుడుత సుదర్శన్,పెంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయ్యాలి

**-ఎకరానికి రూపాయలు 50 వేల పరిహారం చెల్లించాలి**
**-భారతీయజనతాపార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రచకోండ యాదగిరి బాబు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (19) :** ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయ్యాలని, ఎకరానికి రుపాయలు 50 వేల పరిహారం చెల్లించాలని భారతీయ జనతాపార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రచకోండ యాదగిరి బాబు అన్నారు. అకాల వర్షానికి.శనివారం ఇబ్రహిం పట్నం మండలం లోని గ్రామలలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ పక్షాన గాలివానకు నష్టపోయిన వరి,పసుపు, నువ్వు, మామిడి రైతుల వద్దకు వెళ్లి రాలిన పంటను పరిశీలించి రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 20వేల ఆర్థిక సాయం తక్షణమే అందించాలని అన్నారు, తక్షణమే జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నతాధి కారులతో సర్వే నిర్వహించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా రైతులను ఆదుకునే ప్రభుత్వాలు కావని ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఆరు సంవత్సరాల క్రింద ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అనే పంట బీమా పథకాన్ని ఇప్పటివరకు మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం దీనికి నిదర్శనం. ఇప్పటికీ అమలు ఉంటే ఇలాంటి ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు రైతులకు పసల్ బీమా పథకం కింద వచ్చే పరిహారం అందేది కానీ ఈ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేయలేకపోవడంతో రాష్ట్రంలోని రైతులందరూ చాలా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేసి తీరాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ తరపున ఆయన డిమాండ్ చేశారు, అలాగే రైతన్నలు కూడా తమ తమ జిల్లాల్లోని కలెక్టర్లకు ఈ బీమా పథకం అమలు గురించి వినతి పత్రం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం లోపార్టీ మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి, భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,జిల్లా నాయకులు సుదవిని మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, నారవేణి విజయ్,సుంచు రణధీర్, బీజేవైఎం రాహుల్ జాగిలం శేఖర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన జైనపురం నాగరాజు, చొప్పరి అరవింద్ లు ఈ నెల 20 నుండి 24 వరకు ఉత్తరప్రదే శ్ రాష్ట్రం అక్బర్ పూర్ లో జరిగే 47వ,జూనియర్ జాతీయస్థా యి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో జరిగిన సెలెక్షన్ ట్రయల్స్ జూనియర్ బాలుర విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపి కైనట్లు కరీంనగర్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లూరి రాజేంద ర్, జిట్టబోయిన శ్రీను లు తెలిపా రు. వీరి ఎంపిక పట్ల ఎంఈఓ రామచంద్రం, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, మాజీ సైనికులు ముదుగంటి వెంకటర మణారెడ్డి, ఓజ్జల మహేష్,ఎండి ఆఫీజ్,ట్రెసరర్ శ్రీను,సంయుక్త కార్యదర్శి అశోక్, పిడి భుమేష్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్.జైనపురం సాయికుమార్, మౌనిక, సన, అక్షయ్, గ్రామస్తులు అభినందించారు.

# వెంకటేశ్వర స్వామి దర్శనం...ఎస్ సి కాలనీలో శ్రమదానం

**-స్థంభంపల్లి లో ప్రభుత్వ విప్ అడ్లూరి పర్యటన**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ శనివారంప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ అభివృద్ధి గురించి గ్రామస్థులతో చర్చించి,పరిసరాలను పరిశీలించారు. అనంతరం రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్‌లో భాగంగా స్తంభంపల్లి లోని ఎస్సీ కాలనీలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వీధిలోని చెత్తను ఊడ్చి శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాము ఖ్యతను దాని ఫలాలను అంద రికి అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్‌లో భాగంగా రెండు రోజుల సర్వోదయ సంకల్ప శిబిరం, శ్రమదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు రావడం జరిగిందని దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సమన్యాయం చేకూరే విధంగా బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగా న్ని రూపొందించడం జరిగిందని అడ్లూరి పేర్కొన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా పల్లకిలో శ్రీనివాసుడు శ్రీదేవి భూదేవిలతో స్వామివారు గ్రామంలోని పెద్ద చెరువులో బోయవాళ్ళు ఏర్పాటు చేసిన తెప్పలో విహరించారు. తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాధవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతుల శ్యామలతుకారాం,మాజీ ఎంపీటీసీ పొన్నకంటి వెంకట్,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సలకం నరసయ్య, దోమ కొండ చిన్నరాజన్న,జోగ ధనంజయ్,శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 19 :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడ తాయని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్,టిఆర్టిఎఫ్ రాష్ట్ర నాయ కుడు బొల్లె చిన్నయ్య పేర్కొన్నారు. సమగ్ర శిక్షణ,రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా మండల విద్యా కేంద్రం ఆధ్వర్యంలో రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్ పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పిఆర్టియు మం డల అధ్యక్షులు అంతడుపుల గంగా రాజం,ప్రధానకార్యదర్శి రాపర్తి నర్సయ్య ,అసోసియేట్ అధ్యక్షుడు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శులు బాపురావు, నరేష్,బెజ్జంకి హరికృష్ణ,ఉషకోల రాము, రిషి,తరంగిని, రజిత, పద్మ,ఉమారాణి, వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 19 :** సమగ్ర శిక్ష ,రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు.మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్ట ప్రయోగింపబడి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులలోశా... య ఆలోచనలు పెంపొందించుటకు, అంతరిక్ష విజ్ఞానం లో ఆసక్తి, అభిరుచి మరియు అవగాహన కలిగించుటకు జిల్లా విద్యాధికారి సూచనల ప్రకారం ధర్మపురి మండల విద్యాధికారి సీతాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎలిమెంటరీ, సెకండరీ స్థాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణిత మరియు సామాన్యశా... అంశాల పైన క్విజ్ పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచి వారిని జిల్లా స్థాయిలో నిర్వహించబోయే క్విజ్ పోటీలకు ఎంపిక చేశారు. మండల విద్యాధికారి సీతాలక్ష్మి గెలుపొందిన వారిని అభినందించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమ నిర్వహణలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వివిధ సబ్జెక్ట్ ఫోరమ్ ల తరుపున ఉపాధ్యాయులు చల్ల.జనార్ధన్, రాజేష్,రవీందర్,రాజేశం, కృష్ణ మరియు విద్యార్థుల గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

## మండల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో 3,4,5 తరగతులకు రాత విధానం ద్వారా, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలో 8,9 తరగతులకు మొబైల్ ఫోన్లో ఆన్లైన్ విధానం ద్వారా ఈ క్విజ్ నిర్వహించారు. వీటిలో విద్యార్థులు చూపిన ప్రతిభా ఆధారంగా జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతి సిహెచ్ మన్విత్ స్తంభంపల్లి, నాలుగో తరగతిలో డి అఖిల్ రాజక్కపల్లి, 5వ తరగతిలో కొత్తపల్లి సంజన జగదేవుపేట, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలో 8వ తరగతి నుంచి బి,సిద్ధార్థ ఆదర్శపాఠశా ల, 9వ తరగతిలో పి అక్షిత ముత్తునూర్, ఏ అమూల్య ఆదర్శ పాఠశాల కు చెందిన వారు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు. వీరు ఈనెల 21న జగిత్యాల లోని టీచర్స్ భవన్లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరు అవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమం లో ఇన్విజిలేటర్లు వీరబత్తిని శ్రీనివాస్, నరేష్, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ కవిత, సిఆర్పి వైద్య వెంకటేష్, సిసిఓ బొలిశెట్టి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

### హైదరాబాద్ సభకు తరలిన

# ఎంఐఎం శ్రేణులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 19 :** కేంద్ర ప్రభుత్వం ముస్లింలపై అక్కసుతో తీసుకువచ్చిన నల్ల చట్టమైన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం ఆవరణ దారుస్సలాం మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంఐఎం పార్టీ శ్రేణులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాలోని మెట్పల్లి కోరుట్ల జగిత్యాల సిరిసిల్ల వేములవాడ ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట పెద్దపల్లి గోదావరిఖని రామగుండం మంథని హుజురాబాద్ జమ్మికుంట హుస్నాబాద్ తదితర పట్టణాలతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లో నుంచి పెద్ద ఎత్తున వాహనాల్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల ఆస్తులపై కన్నేసి కక్ష సాధింపు చర్యలలో భాగంగా, వక్ఫ్ సవరణ బిల్లును తీసుకొచ్చి ముస్లింలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు కుట్ర చేస్తుందని గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. దీంతో ముస్లింలకు తీవ్రస్థాయిలో నష్టం చేకూర్చే విధంగా సవరణ బిల్లు తీసుకొచ్చి అప్పనంగా ఆస్తులను కేంద్ర ప్రభుత్వ పరిధిలో తీసుకునే కుట్రలను యావత్తు దేశవ్యాప్తంగా ముస్లింలందరూ, ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఏకమై తెలంగాణలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సారథ్యంలో మూకుమ్మడి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. త్వరలో కరీంనగర్ పట్టణంలో పెద్ద ఎత్తున వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా నుంచి ముస్లిం సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సైతం తరలి వెళ్ళినట్లు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తాం

**-ఆధ్యాత్మిక, సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మహావాది సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు రామడుగు సాయి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఏప్రిల్ 18 :** మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన డివిజన్ ఆధ్యాత్మిక అధ్యక్షులుగా, ఉపాధ్యక్షుడిగా తమకప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని మహావాది సతీష్ కుమార్, రామడుగు సాయి శ్రీనివాసులు తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో నూతనంగా ఈ కమిటీని ఏర్పాటు చేయడం ఆ బాధ్యతలను తమకు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, కోశాధికారి గడిపెల్లి అజయ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎం కిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిష్పక్షపాతంగా వార్తలు రాయాలి

**-మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఏ పార్టీకి అనుబంధం కాదు**

**-మంథని డివిజన్ మీడియా అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్**

**-డివిజన్ మీడియా క్లబ్ పూర్తిస్థాయి కమిటీల నియామకం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఏప్రిల్ 18 :** పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనాలపై దృష్టి కేంద్రీకరించాలని , అలాగే కొందరు మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఏ పార్టీకి అనుబంధం కాదని,మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల ఏర్పాటు చేయనట్టు చెప్పారు.ప్రతి ఒక్క పాత్రికేయుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. సమాజంలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ తటస్థంగా వ్యవహరిస్తూ అందరి మెప్పు పొందడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అలాగే కొందరు పనిగట్టుకొని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఈ క్లబ్బు ఏ పార్టీకి అనుబంధం కాదని పేర్కొన్నారు. డివిజన్లోని పాత్రికేయుల సాధకబాదాలకాలు తెలుపుకునేందుకే ఈ క్లబ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్లబ్ పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. ఇందులో క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తాటి వాసు గౌడ్, ఆధ్యాత్మిక సాంస్కృతిక,,సేవా కమిటీ డివిజన్ అధ్యక్షులుగా మహావాది సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా రామడుగు సాయి శ్రీనివాస్, మంథని మండల కన్వీనర్ గా సిలివేరు మహేందర్, రామగిరి మండల కన్వీనర్ గా పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్తారం మండల కన్వీనర్ గా అక్కల నారాయణ, కమాన్పూర్ మండల కన్వీనర్ గా గాదె బాలయ్య, ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా చీరాల రవీందర్, సభ్యులుగా మంథని లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా పి ఎస్ అశోకన్, దగమ సదవలి, అరిగెల నారాయణ, కాశిపేట శ్రీకాంత్, ప్రచార కమిటీ కార్యదర్శిగా తూర్పాటి రాము, దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షుడుగా కాచెర్ల శంకర్, సభ్యులుగా ఏగోలపు సంతోష్ గౌడ్, ప్రెస్ క్లబ్ సలహాదారునిగా నాగేల్లి రాజబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, గడి పెల్లి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్ తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాణి పాఠశాలపై ఎస్సీ జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 19 :** రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ వాణి పాఠశాల పై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర కు ఫిర్యాదు చేసినట్లు బిజెపి నాయకులు శ్రీనివాస్ తెలిపారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి వారి సహకారంతో నిర్వహిస్తున్న వాణి వాణి సెకండరీ స్కూల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలపై, కార్మిక పిల్లలు మరియు భూనిర్వాసితుల పిల్లల తల్లిదండ్రుల నుంచి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న విషయం గురించి, ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలకు పిఎఫ్ కటింగ్ చేయకపోవడం మరియు బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించక పోవడం గురించి, వాణి స్కూల్లో విద్యార్థులకు సి బి ఎస్ సి సిలబస్ ఏర్పాటు గురించి, విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఫీజులు రాయితీ ఇవ్వాలి అని ఆయనతో చర్చించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలన్నీ జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు సింగరేణి సి అండ్ ఎండి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండలాధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 19 :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభిస్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్,గుంటి భూమయ్య,నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 19 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,పొన్నం వెంకటేష్ గారి అమ్మమ్మ గారైన పొన్నం బాలవ్వ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా నేడు వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసిన రావుల రమేశ్ గారు ఆయనతో పాటు నాయకులు మాజీ ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మార్కొండ భూమయ్య, నార్ల అశోక్,గుంటి వెంకటేష్, కొలిపాక కిరణ్,దరిపల్లి వేణుకుమార్, సుదగోని సదయ్య, గీకురు రమేశ్, కందుకూరి శ్రీనివాస్,కామేర బొందయ్య, అహ్మద్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 19 :** అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్-25 ద్వారా ఎన్ఐటీలో ప్రవేశానికి ఎస్ఆర్ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు అర్హత సాధించారని కళాశాలల జోనల్ ఇన్చార్జ్ నేదురు తిరుపతి తెలిపారు. శనివారం అలుగునూర్ లోని ఎస్సార్ కళాశాల ఆవరణలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కళాశాలకు చెందిన దాదాపు 185 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో విజయ పతాకాన్ని ఎగరవేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా




12లక్షల 50వేల మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 2లక్షల 20వేల మంది అర్హత సాధించారని తెలిపారు. ఇందులో ఎస్ఆర్ కళాశాలకు చెందిన 600మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 185 మందికిపైగా అర్హత సాధించినట్లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు వై భరణి శంకర్ జాతీయస్థాయిలో 88వ ర్యాంకు, బీ సురేష్ 98వ ర్యాంకు, ఏ కార్తిక్ 584వ ర్యాంకు, లకావత్ మాధవ్ చరన్ 707వ ర్యాంకు, లునావత్ రామ్ చరణ్ 777వ ర్యాంకు, పత్తెం హృషికేష్ 796వ ర్యాంకు సాధించగా వారితోపాటు మరో ఏడుగురు విద్యార్థులు 6వేలలోపు ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఇంతటి విజయాన్ని అందించి, కళాశాలకు జాతీయస్థాయిలో పేరు తీసుకొచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కరీంనగర్ డీజీఎం వాసుదేవ రెడ్డి, జోనల్ ఇన్చార్జ్ నేదురు తిరుపతి, ప్రిన్సిపాల్స్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# రైతు మహోత్సవంను విజయవంతం చేద్దాం

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 19 :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం జరగనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని జిజి కాలేజీ గ్రౌండ్‌లో జరిగే ఈ రైతు మహోత్సవం ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ప్రారంభి స్తారని తెలిపారు.ఇక మూడు రోజుల పాటు జరిగే ఈ రైతు మహోత్సవంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులు రైతు మహోత్సవ ప్రదర్శనలో పెట్టను న్నట్లు తెలిపారు.వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం రైతు మహోత్సవంలో ఉండనున్నట్లు దాదాపు 150 కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అందులో వ్యవసాయం అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్‌లు,ఎఫ్‌సిఓలు ప్రైవేట్ కంపెనీ లకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయ న్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రగతిశీల/ అవార్డు గ్రహీత రైతులచే కొత్త సాంకేతికత పద్ధతులపై 3 రోజుల వర్క్‌షాప్ ఉంటుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు జరిగే రైతు మహోత్సవం కు వేలాదిమంది రైతులు పాల్గొనాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి , ఎడ్ల రాజ్ కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్, జిల్లా ఇండస్ట్రియల్ శాఖలను ప్రక్షాళన చేయాలి

**-బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 19 :** దాదాపు ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ లో, జిల్లా ఇండస్ట్రియల్ శాఖ లలో జరుగుతున్న అవినీతి ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయన్నారు. గతంలో జిల్లా ఇండస్ట్రియల్ అధికారి కూడా అనిషాకు దొరికిన దాఖలాలు ఉన్నాయి అన్నారు. ఈ దళారి వ్యవస్థ వల్ల అసలైన, అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగటమే కాకుండా వారికి డబ్బులు ఇచ్చి మోసపోతున్నారని వాపోయారు. పేరుకే ఎస్సీ ల కోసమని భారీగా నిధులు కేటాయిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూన్న తీరు ప్రస్తుత ప్రభుత్వం అయిన చరమ గీతం పాడాలని కోరారు. దాదాపు 2020-21 వ ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి మీద విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు కేటాయించిన నిధులు ఎటువైపు దారి మళ్లించారో తెలుపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా రాజీవ్ యువ వికాసం పథకంలోనైన పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారికే ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ప్రకటనల మాదిరిగా ప్రతి సంవత్సరం ఇచ్చిన వారి జాబితాను ప్రజలకు తెలిసే విధంగా పెట్టాలన్నారు. ఒకవేళ అర్హత లేకపోతే ఎందుకు ఋణం మంజూరు కాలేదో కారణాలతో లబ్దిదారునికి వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రక్షాళన చేయాలి కోరారు.

# తహశీల్దార్‌కు విశ్వహిందూ పరిషత్ వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 19 :** విశ్వహిందూ పరిషత్ ధర్మపురి ప్రఖండ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న మారణ కాండను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా పిలుపునివ్వగా శనివారం ధర్మపురి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తహశీల్దార్ కు వినతిపత్రం అందించి రాష్ట్రపతికి వినతి పత్రాన్ని పంపించాలని కోరారు.ఈ సందర్భంగా హిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రాంత టోలి సభ్యులు అల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ జిల్లాలో జిహాదీ మూకలు, రోహింగ్యాలు జరిపిన దాడుల్లో 12 మంది చనిపోయారని 500 మంది తమ ఇల్లు వదిలి శరణార్థి శిబిరాలకు వెళ్లారని వారి యొక్క ఆస్తులను తగలబెట్టారని, ఇదంతా కూడా హిందూ మెజారిటీ ఉన్న హిందూ దేశంలోనే జరుగుతున్న చరిత్ర ఆ రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు క్షిణించాయని, తక్షణం రాష్ట్రపతి పాలన విధించాలని, కేంద్ర బలగాలను కూడా పెద్ద ఎత్తున మోహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత జిల్లా ప్రముఖ్ కస్తూరి రాజన్న, నగర సహకార దర్శులు వెనగందుల రవి, కలికోట రాజేష్, బజరంగ్దళ్ నగరసహ సంయోజక్ ఆసం సురేష్, నగర సత్సంగ్ ప్రముఖ నలుమాస్ శంకరయ్య భాజపా పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ మాజీ అధ్యక్షులు బెజ్జారపు లవన్ కుమార్ తిరమందాసు సత్యనారాయణ, బజరంగ్దళ్ మండల సహా సంయోజక్ భోగ రమేష్, అప్పం మల్లేష్, కాశెట్టి హరీష్ బజరంగ్దళ్ కార్యకర్తలు నాగరాజు శర్మ, దివిటి శ్రీకాంత్, సోమిశెట్టి రంజిత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు లూప్ లైన్ సమస్యలున్నచో తెలియజేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 19 :** రామగిరి మండలంలో విద్యుత్ సమస్యలు గానీ గ్రూప్ లైన్లో సమస్యలున్న గాని వెంటనే తెలియజేయాలని రామగిరి ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ మహేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల రామగిరి మండలం నవాబ్ పేట గ్రామపంచాయతీ వద్ద విద్యుత్ స్తంభాలు వంగిపోవడంతో ఆయా విద్యుత్ స్తంభాలను మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య అయినా తమ దృష్టికి వస్తే పూర్తి స్థాయిలో దాన్ని మరమ్మతులు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా వేసవిలో ఈదురు గాలుల వల్ల స్తంభాలు విరిగిపోవడం వంగిపోవడం జరుగుతుందని అటువంటి జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# సఫాయి కార్మికుల కూతురు వివాహానికి క్వింటల్ బియ్యము సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 19 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికుడిగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన సోమరపు బుచ్చయ్య దేవవ్వల కూతురు రాధిక వివాహానికి క్వింటల్ బియ్యాన్ని దుమాల మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్ శనివారం అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేందర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కొలనూరు శంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందే సతీష్ గ్రామస్తులు కర్రోళ్ల అంజనేయులు బిక్షపతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభకు వికలాంగుడి విరాళం



**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 19 :** సారంగపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే వికలాంగుడు తనకు వస్తున్నఆసరా పెన్షన్ డబ్బుల నుంచి రూ.2 వేలను బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లకు శనివారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తేలు రాజు, నాయకులు ప్రసాద్, సాంబారి గంగాధర్, జలందర్, గంగాధర్, గంగలచ్చం తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి చేరిన మృతదేహం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 19 :** ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ ఇటీవల దుబాయ్ లో హత్యకు గురికాగా శనివారం మృతదేహం స్వగ్రామమైన దమ్మన్నపేటకు చేరింది. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్షణ్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొని, కుటుంబాన్ని ఓదార్చి రాష్ట్ర ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 19 :** కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పిఏసిఎస్ ఛైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పిన నేతలు ఇప్పుడు వరి ధాన్యం కొనుగోలు పై ఏ విధంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టాల్పరీన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ముత్యాల గంగాధర్, రాజోజి భూమయ్య, బూరుగు రామస్వామి గౌడ్, అంకం ప్రకాష్, వోలేపు రాజేష్, గడ్డం గంగరాజం, పాతర్ల సత్యం, మహంకాళి రాజన్న, పిట్టల నరేష్, విజయ్, గూడ స్వామి, కుర్మా రాజారెడ్డి, అల్లం రాజమౌళి, రాములు, సోగ్రాభి, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, తుపాకుల బాజన్న, సదుల వెంకటస్వామి, కరుణాకర్, అయిండ్ల గణేష్, జీకురి కిషోర్, నజ్జు, దశరథం, సోహైల్ , లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లో అవగాహన కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్,19 :** కోరుట్ల పట్టణంలోని బిలాల్ పురా అంగన్వాడి సెంటర్లలో పండ్లు కూరగాయల దినోత్సవం, పిల్లలు కుటుంబాల ఆరోగ్యకరమైన స్నాక్స్ తెచ్చుకొని పంచుకోవాలని ప్రోత్సాహించరు. సామాజిక వేడుకలు భాగంగా,ఆరోగ్యకరన జీవనశైలికి పోషకాహారం ముఖ్యం అని మహిళలు బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవన శైలికి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పట్టణంలోని బిలాల్పూర్ అంగన్వాడి సెంటర్ సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో శనివారం పోషకాహారం ప్రాముఖ్యత చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్సు గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు బాలామృతం ప్లస్ కొలతలు వివరించి పేరైటీ తోటల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ



మోతాదులో తీసుకోవాలని గర్భిని లకు బాలింతలకు మహిళలు తల్లులు పిల్లలు సాయి ఈశ్వరి సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావ్, తిరుమల గంగాధర్, రంజిత్, మాచ్చా కవిత, బిలాల్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రియాజ్ సూపర్వైజర్ భారతి ఏ ఎన్ ఎం రజిత, ఆశా వర్క్స్, గర్భిణీలు బాలింతలు పిల్లలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 19 :** అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులని ఆదుకోవాలి బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి అన్నారు.మండలంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా అనేక గ్రామాలలో ఈదురు గాలుల వాన బీభత్సం సృష్టించింది.రైతులకు పంట చేతుకు వచ్చే సమయంలో వరి,నువ్వు, సజ్జ,మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి, మామిడి కాయలు పెద్దఎత్తున్న రాలిపోగ భారీ ఈదురు గాలుల మూలంగా ధాన్యం కుప్పలపై ఉన్న తాటి పాత్రలు చెల్లాచెదురు అవడం వల్ల కల్లాల్లో ఉన్న వరి ధాన్యం తడిసిపోయిందాని మాట్లాడారు. ప్రభుత్వం తక్షణం స్పందించి పంట నష్ట పోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించి రైతులని ఆదుకోవాలనీ తడిసిన ధాన్యాన్ని భేషరతుగా కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మారు జనార్ధన్, జంగిటి శ్రీధర్, పీసు రాజేందర్, డబ్బు రమేష్,ఏషాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్, అధికారులపై చర్యలు తీసుకోవాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని, అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన దీనికి మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని,ఎల్టిపీ స్మరన్ మరియు మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు శనివారం ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. గత పదేండ్ల క్రితం మునిసిపల్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపట్టి అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయాన్ని ఎగొట్టిన ఏనుగుల రాజమల్లయ్య పై గత 30 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు ఎందుకు చేపట్టలేదన్నారు. ప్రభుత్వాని మరియు పోలీసుల్ని తప్పుదోవపట్టించి ఈ భవనాన్ని పిల్లర్లు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమమంగా నిర్మించిన ఏనుగుల రాజమల్లయ్యతో పాటు అక్రమ నిర్మాణానికి సహకరించిన ఎల్టిపీ (ఇంజనీర్ ) స్మరన్ పై ఎలాంటి లీగల్ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని,ఆ ప్రయివేట్ ఇంజనీర్ స్మరన్ ఆధ్వర్యంలో ఇలాంటి అనధికార నిర్మాణ అనుమతులు ఎన్నో ఇప్పించడానికి సహకరిస్తున్నాడని, టిపివో శ్రీనివాస్, టిపి ఎస్ ప్రవీణ్, మునిసిపల్ ఆర్వో, అప్పటి కమిషనర్ చిరంజీవి, అప్పటి కౌన్సిలర్ లపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.

## ఉరేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని స్థంబంపల్లిలో పాకాల దేవమ్మ 58 అనే వృద్ధురాలు అనారోగ్య సమస్యతో జీవితం పై విరక్తి చెంది శనివారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు. మృతు రాలు గత 15 ఏళ్లుగా అస్తమా తో బాధపడుతున్నట్లు, గత సంవత్సరం కాలు విరగటంతో ఆపరేషన్ జరిగి మంచనికే పరిమితం అయిందని ఈమె పెద్ద కుమారుడు పాకాల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 19 :** ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ దుబాయ్ లో హత్యకు గురికాగా వారి కుటుంబాన్ని శనివారం జగిత్యాల జిల్లా పద్మశాలి యువజన అధ్యక్షుడు అయ్యోరి రాజేశ్ పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు పులిశెట్టి మల్లేశం,దండవేణి గంగమల్లు,గడ్డం బాలరాజు,తదితరులున్నారు.

## తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి,కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడం తో శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ధీంతో ఆ వృద్ధురాలి తరపున హరి అశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025 న సీ/667/24 న వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించి వృద్ధురాలు లవంగ చిన్నమ్మ కు ఆమె ఇంటిలోనే నివసించడానికి, ఆమెకు పోషణ,వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని,వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులున్నారు.

## వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఉంటాయని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాస లో పనిచేస్తూన్న మొహమ్మద్ సలామోద్దీన్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలామోద్దీన్ 29 ఏళ్ల సంవత్స రాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని, పాఠశాలలో మౌలిక వసతులు కూడా ఎంతో కృషి చేశారన్నారు. సలామెద్దీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, మాజీ సర్పంచ్ నందయ్య, డీసీఈబీ సెక్రెటరీ మురళీ మోహన్ చారి, మండల విద్యాధికారులు గాయత్రి, నరేశం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగా నరసయ్య, టి పి టి ఎఫ్ నాయకులు రమేష్, రామచంద్రం, డిటిఎఫ్ నాయకులు నరేందర్, బయలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్, తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామి వారసుడు మరో చరిత్ర సృష్టించారు

**-పదవీవిరమణ పొందిన కార్మికుల పెన్షన్‌కు రూ.140 కోట్లు నిధులు విడుదల**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) ఏప్రిల్ 19 :** దేశానికి సేవ చేసిన పూర్వ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి విని ట్రైటిల్ చేసిన పెన్షన్ పథకానికి మళ్లీ ప్రాణం పోసిన ఘట్టం శనివారం జరిగింది. ఆయన పదవీ కాలంలో ప్రారంభించిన పెన్షన్ పథకానికి 35 సంవత్సరాల తరువాత, ఆయన మనవడు వంశీ కృష్ణ పునర్జీవం కలిగించారు. కేవలం మాటలకే కాదు, పోరాటం చేసి, కృషి చేసి, పెన్షనర్ల కోసం రూ.140 కోట్లు నిధులుగా కేటాయింపు సాధించారు. ఈ నిధుల విడుదలతో పాటు పెన్షన్ మొత్తం పెరిగే అవకాశం ఉండటంతో పదవీవిరమణ పొందినవారు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు ఈ పెన్షన్ పథకం ద్వారా ఉపశమనాన్ని పొందే అవకాశం ఏర్పడింది.వంశీ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, "ఇది కేవలం ఆరంభం మాత్రమే. నేను ఆశిస్తున్న దేన్నైతేనా సాధించకుండా వదలను. ప్రతి పెన్షన్ పొందేవారికి కనీసం రూ.10,000 నెలవారీగా అందే వరకు నా పోరాటం కొనసాగుతుంది," అని స్పష్టంగా తెలిపారు.పెన్షన్‌దారుల సంఘాలు, సామాజిక సేవా సంస్థలు, కార్మిక సంఘాల నుంచి వంశీ కృష్ణకు భారీ మద్దతు లభిస్తోంది. ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కొందరు వృద్ధులు కంటతడి పెట్టుకుంటూ, "మా నాన్న కాలంలో కాకా వెంకటస్వామి పెన్షన్ ఇచ్చారు. ఇప్పుడు ఆయన మనవడు మళ్లీ వచ్చి పోరాడి మాకు కొత్త ఆశ ఇచ్చాడు," అంటూ భావోద్వేగంతో స్పందించారు.ఈ ఘటన ఒక కుటుంబ రాజకీయ వారసత్వం కాదు ు ఇది ప్రజా సంక్షేమాన్ని కుటుంబంగా ఎలా అర్థం చేసుకోవచ్చో చూపించిన ఉదాహరణగా నిలుస్తోంది.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతూ శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించబడి. తేమశాతం 17కు దిగువగా వస్తున్నప్పటికీ ధాన్యాన్ని తూకం వేయడంలో ఆలస్యం అవుతుండడంతో ఈదురు గాలులతో పాటు ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతుందన్నారు. జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తూకం వేయించి మిల్లులకు తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# విద్యారంగ సంస్కరణలు పాఠశాలల మూసివేతకు దారి తీయకూడదు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ను మూసివేసే విధానాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలోని డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి నరేందర్ వార్షిక నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యారంగం క్షీణించినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేతకు ప్రయత్నించడం సరికాదన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే సాకుతో మండలానికి కేవలం ఐదు ప్రాథమిక పాఠశాలలు, మూడు ఉన్నత పాఠశాలలు, మాత్రమే ఉండేలా విద్యా కమిషన్ చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి శ్యామ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధానాన్ని డిటిఎఫ్ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఈ విధానం సామాజిక సమతుల్యతకు భంగం కలిగిస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం అత్యవసరమని సూచించారు. డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి. ఏ లు,పి ఆర్ సి ని,హెల్త్ కార్డులను, బకాయిలను,చెల్లింపుట్లలో నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, సంపత్,గంగరాజ్, రజాక్, రాజేందర్,పద్మ, మండల కమిటీ సభ్యులు పద్మనాభం, నాగభూషణం, శంకరయ్య,శ్రీనివాస్,హరికృష్ణలు పాల్గొన్నారు.అనంతరం డిటిఎఫ్ జిల్లా కమిటీని ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి బి శ్యామ్ , ఎన్నికల పరిశీలకులుగా ఏ. సదానందం రాష్ట్ర కౌన్సిలర్ వ్యవహరించి డిటిఎఫ్ జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నం రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దాశెట్టి రవీందర్ రెడ్డి,ఇంద్రాల రామేశ్వర్, పి పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఏ నరేందర్, కార్యదర్శులుగా మొగిలి గంగారాజం, నీలం సంపత్, గడప రాజేందర్,గట్ల సంతోష్, రాష్ట్ర కౌన్సిలర్ గా అబ్దుల్ రజాక్,బి లతాదేవి,ఆర్ నావేద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వి.రవీందర్ రెడ్డి,సభ్యులుగా సయ్యద్ ముజాబీర్, ఎన్ హరికృష్ణలు ఎన్నికయ్యారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్ 19 :** ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కోరుట్ల మండలం సర్పరాజ్ పూర్ గ్రామానికి చెందిన కొక్కు నడిపి గంగారాం ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే సంజయ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అతనికి ప్రమాద బీమా నుండి ఐదు లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి. సర్పరాజ్ పూర్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు చెక్కను అందజేశారు.

# సూరంపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 19 :** కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజానర్సింగ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు నారాయణ గౌడ్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అల్లేశ్వరి గణేష్ చారి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 19 :** పోషక విలువలు గల ఆహారం చిన్నారులు, బాలింతలకు, గర్భిణీలకు అందిస్తేనే వారికి మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఈ మేరకు పోషణ పక్వాడా కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని బండలింగాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ,బాలింతలకు పండ్లు, కూరగాయలు వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, వెన్నెల,గంగమణి,ఆశాలు పద్మ గర్భిణీలు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ కు చెందిన కంటెం తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కాలును తొలగించారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలిసి శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు శైలందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడిలో పోషణ పక్షం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 19 :** కొడిమ్యాల మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాలను ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడి కేంద్రంలో కొడిమ్యాల -7 నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు కిశోర బాలికలకు భాగంగా రక్తహీనత లోపాల వల్ల జరిగే నష్టాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కట్ల అనసూర్య, తల్లిదండ్రులు అంజలి, వసంత నాజీన్ పాల్గొన్నారు.

# జగిత్యాలలో క్రైస్తవుల ర్యాలీ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 19 :** గుడ్ ఫ్రైడే,ఈస్టర్ ను పురస్కరించుకొని శని వారం జగిత్యాల పట్టణం లో జగిత్యాల నియోజక వర్గ పాస్టర్స్, ఇవాంజలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా మిషన్ కాంపౌండ్ లో ఉన్న సిఎస్ఐ చర్చి నుంచి కొత్త బస్టాండ్ వరకు శాంతియుతంగా ర్యాలిని నిర్వహిం చారు. ర్యాలీని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవలన్నారు. క్రైస్తవు లందరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియ జేశారు.జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ యేసు క్రీస్తు శరీరదరి గా,మానవ రూపంధరించి ఈ భూలోకంలో కన్యక గర్భం నుంచి పుట్టరాన్నారు. యేసు క్రీస్తు ఈ లోకం వచ్చింది సర్వ మానవాళి పాపం నుంచి విడుదల కోసం వచ్చారన్నారు. అందుకే ఈ లోకంలో ముప్పది మూడున్నర సంవత్సరాలు జీవించి,అనంతరం మృతి పొంది తిరిగి లేచదాన్నారు..మరణాన్ని గెలిచి ఆయన మళ్ళీ రెండవ రాకడలో ఈ లోకానికి తీర్పు తీర్చడానికి వస్తడా న్నారు.పరలోకానికి (స్వర్గానికి ) వెళ్ళా లంటే మార్గం తనే అని బోధించా రన్నా రు. మనిషిని మనిషిగా చూడటం, మానవత్వం కలిగి జీవం చదమే యేసు క్రీస్తు చూపిన మార్గం అని తెలిపారు. క్రైస్తవ్యం మతం కాదు మానవుణ్ణి సృ జించిన దేవుణ్ణి తెలుసుకొని, చేరుకునే మార్గం అని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమల్లో జిల్లా లోని అసోసియేషన్ నాయకులు,పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.